స్వయంభు ఏకముఖ దత్తాత్రేయుడు

- సుదీర్ఘ చరిత్ర కలిగిన నగరంలోని సంతాచార్య మఠం
- నేడు దత్త జయంతి

నిజామాబాద్ కల్చరల్, డిసెంబర్ 24 : జిల్లాకేంద్రంలోని గాజుల్‌పేట్‌లో ఉన్న దత్త మందిరంలోని ఏకముఖ దత్తాత్రేయుడు భక్తుల కోర్కెలు నెరవేర్చే అవధూతగా పూజలందుకుంటున్నాడు. జిల్లాకేంద్రంలోని గాజుల్‌పేట దత్త మందిరంలోని ఈ మందిరానికి 300 సంవత్సరాల చరిత్ర ఉన్నది. పురాతన ఆలయాల్లో ఒకటైన ఈ ఆలయం.. దత్తాత్రేయుడు ఏకముఖ రూపంలో దర్శనమివ్వడం దక్షిణ భారతదేశంలో మొదటి ఆలయం కావడం విశేషం. పూర్వం మహారాష్ట్రలోని కంధార్‌కు చెందిన సాధు మహరాజ్, గంగాఖేడ్‌కు చెందిన సంతాచార్య మహరాజ్ ధర్మప్రచారంలో భాగంగా ఇందూరు నగరంలో గాజుల్‌పేట గురుద్వార్ ప్రాంతంలో బస చేశారు. ఆ సమయంలో దత్తాత్రేయుడు ప్రత్యక్షమై ఈ ప్రాంగణంలో తన విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజలు చేయమని ఆజ్ఞాపించారని చెబుతారు. ఆనాటి నుంచి సంతాచార్య మఠంలో ఏకముఖ దత్తాత్రేయుడిగా భక్తుల పూజలందుకుంటూ భక్తుల కోర్కెలను నెరవేర్చుతున్నాడు.

దత్త వారోత్సవాలు

ఈనెల 27వ తేదీ వరకు అవధూత దత్త జయంతి ఉత్సవాలు నిర్వహిస్తాం. ప్రతిరోజూ అభిషేకం, మహిళ భక్తులతో భజన, విష్ణు సహస్రనామ పారాయణం, పాదపూజ, హారతి, పల్లకీసేవ, గురు చరిత్ర పారాయణం తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. దక్షిణ భారతదేశంలో ఏకముఖ దత్తాత్రేయుడు జిల్లా కేంద్రంలో ఉండడం విశేషం.

- యోగేశ్ మహరాజ్, అర్చకుడు

నేడు పుస్తకావిష్కరణ

నిజామాబాద్ కల్చరల్, డిసెంబర్ 24 : యశస్విని సాహితీ సమితి ఆధ్వర్యంలో న్యాల్ కల్‌రోడ్‌లోని లలితాదేవి ఆశ్రమాలయంలో తంగుడిగె శ్రీధర్‌రావు గారి ద్విపద గీత, డాక్టర్ ఫణీంద్ర రచించిన శ్రీ లలితా సహస్ర నామ పద్యార్చన వైభవం, శ్రీ పరదేవతార్చన, భక్తభాగ్యరాశి– బాసరేశి 4 పుస్తకాలను నేడు (సోమవారం) ఉదయం 9.30 గంటలకు ఆవిష్కరించనున్నట్లు సమితి అధ్యక్షుడు డాక్టర్ బోచ్చర్ ఓంప్రకాశ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ అయాచితం నటేశ్వరశర్మ, విశిష్ట అతిథిగా కొరిడే విశ్వనాథశర్మ, గౌరవ అతిథిగా తల్లావఝుల మహేశ్‌బాబు, ప్రముఖ కవయిత్రి మంచినీళ్ల సరస్వతీ రామశర్మ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. సాహితీ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మరిన్ని వివరాలకు 9441955998 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

నగరంలోని ఓల్డ్ ఎన్జీవోస్ కాలనీలో ఉన్న లిబర్టీ పాఠశాలలో క్రిస్మస్ సంబురాలను ఆదివారం నిర్వహించారు. క్రిస్మస్ పండుగ విశిష్టతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల వేషధారణలు, చేసిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

– ఖిల్లీవాడి, డిసెంబర్ 24

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 'రైలా' వేడుకలు

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ముఖ్యఅతిథులు

ఖిల్లీవాడి, డిసెంబర్ 24 : రోటరీ క్లబ్ ఆఫ్ – 3150 నిజామాబాద్ ఆధ్వర్యంలో రోటరీ యూత్ లీడర్‌షిప్ అవార్డ్స్ (రైలా) వేడుకలను ఆదివారం ప్రారంభించారు. మాధవ్‌నగర్‌లోని ఎస్సెస్సార్ డిస్కవరీ అకాడమీలో మూడు రోజుల పాటు వేడుకలు నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణ, రోటరీ జిల్లా రైలా చైర్మన్ జితేంద్ర మాలానీ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి సుమారు 120 మందికి పైగా విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోటరీ జిల్లా మాజీ గవర్నర్ సీఏ సురేశ్, గౌరవ అతిథులుగా మెజీషియన్, రోటరీ మాజీ అధ్యక్షుడు సామల వేణు, ప్రముఖ కొలాబరేషన్ కోచ్ కేఎస్.శర్మ, యూఎస్ఏ ప్రతినిధి డిచ్‌పల్లి రాజేందర్ హాజరయ్యారు. ఈనెల 25న సాహస క్రీడలను తెలంగాణ అడ్వెంచర్స్ సొసైటీ కుల్లా రంగారావు ఆధ్వర్యంలో అలీసాగర్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. 26న ఫిలిం ఎగ్జిబిటర్, సామాజిక కార్యకర్త అంశాలపై సెమినార్లను నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో నాయకత్వ లక్షణాలు, సామాజిక అంశాలు, ఉన్నతమైన లక్ష్యంపై సెమినార్లను నిర్వహించి, తగిన శిక్షణ ఇవ్వడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని చెప్పారు. కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు కార్యదర్శి ఎన్.ప్రసన్నకుమారి, కోశాధికారి ఇందూరి శ్రీనివాస్, డాక్టర్ మారయ్యగౌడ్, ఆకుల అశోక్, ధీరజ్‌రెడ్డి, అతుల్ మంగే, ఎస్సెస్సార్ ప్రిన్సిపాల్ భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక

నిజామాబాద్ రూరల్, డిసెంబర్ 24 : రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశాన్ని వినాయక్‌నగర్‌లోని కర్కా రాజారెడ్డి నిలయంలో ఆదివారం నిర్వహించారు. జిల్లాలోని మోటాడిరెడ్డిలు వివిధ గ్రామాల నుంచి జిల్లా కేంద్రంలో స్థిరపడిన 129 కుటుంబాలకు చెందిన వారు ఈ సమావేశంలో పాల్గొని నూతన కమిటీని ఎన్నుకున్నట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గుడిపల్లి నాగిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. అధ్యక్షుడిగా గుడిపల్లి నాగిరెడ్డి, ప్రధానకార్యదర్శిగా మూల జగన్‌రెడ్డి, కోశాధికారిగా ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా గాదరి సంజీవ్‌రెడ్డి, ల్యాబ్ కర్కా గంగారెడ్డి, సాయారెడ్డి, సుధాకర్‌రెడ్డి, గంగారెడ్డి, ఆర్గనైజేషన్ సెక్రటరీగా జితేందర్‌రెడ్డి, శ్రావణ్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా ఒంటెల గంగారెడ్డి, కె.గంగారెడ్డి, అరికెల శ్రీకాంత్‌రెడ్డి, బేతి రవికుమార్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, సలహాదారులుగా విజయేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, చెన్నారెడ్డి, న్యాయ సలహాదారులుగా నల్ల సుభాష్‌రెడ్డి, ఈసీ మెంబర్లుగా అన్నం సతీశ్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, సవీన్‌రెడ్డి, నారాయణరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా శేఖర్ వ్యవహరించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ఇందల్వాయి, డిసెంబర్ 24 : మండలంలోని ఎల్లారెడ్డిపల్లికి చెందిన బీజేపీ కార్యకర్త భాగీశ్ చౌదరి ఓటు వేయడానికి వచ్చి, తిరుగుప్రయాణంలో లోలం వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. బాధిత కుటుంబానికి బీజేపీ రూరల్ ఇన్‌చార్జి కులాచారి దినేశ్ ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. తన సొంత డబ్బులు రూ. 10వేలు, ఎల్లారెడ్డిపల్లి బీజేపీ గ్రామశాఖ ద్వారా రూ.10 వేలు బాధిత కుటుంబానికి అందజేశారు.

'ప్రహరీ పనులను నిలిపివేయాలి'

ఇందల్వాయి, డిసెంబర్ 24 : డిచ్‌పల్లి మండలంలోని సుద్దపల్లి–దేవ్‌పల్లి శివారులో సీఎంసీ యాజమాన్యం అక్రమంగా నిర్మించిన ప్రహరీని నిలిపివేసి, తొలగించాలని బీజేపీ మండల అధ్యక్షుడు వెంకటరమణ కోరారు. డిచ్‌పల్లిలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. సుద్దపల్లి రెవెన్యూ పరిధిలోని దేవ్‌పల్లి గ్రామపంచాయతీ తుట్టకుంట కట్ట వెంబడి సీఎంసీ యాజమాన్యం ప్రహరీ నిర్మించిందని, ఈ విషయమై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సుద్దపల్లి రెవెన్యూకు సంబంధించి సర్వేనంబర్ 613లో 10–23 ఎకరాల భూమి ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే సీఎంసీ యాజమాన్యం ఇలాంటి చర్యలకు పాల్పడడం సరికాదన్నారు. ఈ విషయమై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పరిశీలించి, న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ

ఇందల్వాయి /వర్ని, డిసెంబర్ 24 : డిచ్‌పల్లి మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లిలో సామూహిక మహాపడిపూజను అర్చకుడు అల్లాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అభిషేకాలు, ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం మాలధారులు, స్వాములకు అన్నదానం చేశారు. గురుస్వాములు వెంకటరమణ, గంగారెడ్డి, సోంనాథ్‌తో పాటు సర్పంచ్, ఎంపీటీసీ పాల్గొన్నారు. వర్ని మండలకేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో మాలధారులు పడిపూజ నిర్వహించారు. భజన చేస్తూ అయ్యప్ప శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు.

నీలకంఠేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న బార్ కౌన్సిల్ సభ్యులు

నిజామాబాద్ కల్చరల్, డిసెంబర్ 24 : రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు, బీజేపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు గోకుల్ రామారావు, బార్ కౌన్సిల్ సభ్యులు అనంత రెడ్డి, మధుసూదన్ రావు తదితరులు జిల్లా కేంద్రంలోని నీలకంఠేశ్వరస్వామిని ఆదివారం దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వేద ఆశీర్వచనంతో వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మహేశ్, ఈవో వేణు బార్ సభ్యులను శాలువాతో సన్మానించారు.

నీలకంఠేశ్వరాలయం వద్ద బార్ కౌన్సిల్ సభ్యులు

క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

నిజామాబాద్ స్పోర్ట్స్, డిసెంబర్ 24 : జిల్లా ప్రజలు, అధికారులకు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, అదనపు డీసీపీ జయరాం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు వారు ఆదివారం వేర్వేరు ప్రకటనలు విడుదల చేశారు. ఏసు క్రీస్తు జన్మించిన ఈ శుభదినాన అందరికీ శాంతి, సౌభాగ్యాలు చేకూరాలని ఆకాంక్షించారు. ఈ క్రిస్మస్ వేడుక ప్రతిఒక్కరి జీవితంలో సంతోషం నింపాలని, ఇంటింటా ఆనందపు కాంతులు వెల్లివిరియాలని, అన్ని రంగాల్లో జిల్లా మరింత ప్రగతి సాధించాలని అభిలాషించారు.

వికసిత భారత సంకల్పయాత్ర

జక్రాన్‌పల్లి, డిసెంబర్ 24 :మునిపల్లి, లక్ష్మాపూర్ గ్రామాల్లో ఆదివారం వికసిత భారత సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని ఎంపీడీవో బ్రహ్మానందం ఆధ్వర్యంలో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను వివరించారు. అనంతరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సాయారెడ్డి, కైలాస్, ఎంపీటీసీ గుడాల అను, ఉమ, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఎంపీవో యూసుఫ్‌ఖాన్, ఏపీవో రవి, మండల వ్యవసాయాధికారిణి దేవిక, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

28 నుంచి 'ప్రజాపాలన'

నిజామాబాద్ రూరల్, డిసెంబర్ 24 : రాష్ట్రప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రజా పరిపాలన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మల్లేశ్ ఒక ప్రకటనలో కోరారు. మండలంలోని 19 గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు రెండు అధికారుల బృందాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఒక బృందంలో తహసీల్దార్ అనిరుధ్, ఎంపీవో మధురిమ, పీఆర్ ఏఈ నరేశ్, మరో బృందంలో ఎంపీడీవో మల్లేశ్, డిప్యూటీ తహసీల్దార్ రంజిత్, సూపరింటెండెంట్ ప్రవీణ్‌రెడ్డి ఉన్నారని తెలిపారు. ఈ నెల 28న కొండూర్, చక్రధర్‌నగర్ తండా, 29న గుండారం, ధర్మారం(ఎం), 30న మల్కాపూర్(ఏ), ధర్మారం తండా, 31న శ్రీనగర్, గాంధీనగర్, జనవరి 1న జలాల్‌పూర్, కేశాపూర్, 2న పాల్దా, మల్లారం, 3న రాంనగర్, మల్కాపూర్ తండా, 4న శాస్త్రీనగర్, కొత్తపేట, 5న తిర్మన్‌పల్లి, ముత్తకుంట, 6న లింగితండాలో ప్రజాపాలన కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

గంగపుత్ర ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వినోద్‌కుమార్

ఖిల్లీవాడి, డిసెంబర్ 24 : హైదరాబాద్ తార్నాకలోని సత్యోదయం హాలులో గంగపుత్ర ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని, రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా నిజామాబాద్ జిల్లాకేంద్రానికి చెందిన మాడవేడి వినోద్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈయన పది సంవత్సరాలుగా జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రచ్చ రఘు, డాక్టర్ రాజన్న, అడ్వకేట్ పూస మల్లేశ్, పాక శంకర్, అశోక్, వెంకట్ పాల్గొన్నారు.

ఘనంగా మల్లన్న పట్నాలు

సిరికొండ, డిసెంబర్ 24 : సిరికొండ మండలకేంద్ర శివారులోని మల్లన్న దేవుడి ఆలయంలో ఘనంగా పట్నాలు, బోనాల పండుగను ఆదివారం నిర్వహించారు. మల్లన్న దేవుడి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. యాదవులు పల్లకీ సేవ నిర్వహించారు. బోనాల శోభాయాత్రలో పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. భక్తులకు మల్లన్న దేవున్ని స్మరిస్తూ అగ్నిగుండం దాటారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

భగవద్గీతపై అవగాహన

నవీపేట, డిసెంబర్ 23: మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయంలో ఇస్కాన్ ఆధ్వర్యంలో భగవద్గీత జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇస్కాన్ ప్రతినిధులు అల్లీ ప్రవీణ్ భగవద్గీత గొప్పదనాన్ని వివరించారు. కార్యక్రమంలో ఇస్కాన్ సభ్యులు లోకేశ్, ప్రసాద్, రాజు అన్నారం సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న ఉత్సవాలు ప్రారంభం

కమ్మర్‌పల్లి, డిసెంబర్ 24: మండలంలోని బషీరాబాద్‌లో ఆదివారం యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లన్న స్వామి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆదివారం భక్తులు మల్లన్న స్వామి మాల ధారణ స్వీకరించారు. యాదవ సంఘ, వీడీసీ సభ్యులు ఆలయంలో పూజలు నిర్వహించి ఉత్సవాలు ప్రారంభించారు. మల్లన్న స్వామికి పల్లకీసేవ నిర్వహించారు.

మల్లన్న స్వామి మాలదారణ స్వీకరించిన భక్తులు

నూతన అయ్యప స్వామి ఆలయం

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

కమ్మర్‌పల్లి, డిసెంబర్ 24: మండలంలోని ఉప్లూర్‌లో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం నుంచి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు నిర్వహించనున్నారు. సోమవారం నుంచి ఈ నెల 29వ తేదీ వరకు ఉత్సవాలు కొనసాగుతాయని, 29న యంత్ర ప్రతిష్ఠాపన, విగ్రహ ప్రతిష్ఠాపన, మహా పడిపూజ, నక్షత్ర జ్యోతి దర్శనం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు. భక్తులు తరలిరావాలని ఉప్లూర్ అయ్యప్ప సేవా సమితి, గ్రామాభివృద్ధి కమిటీ సభులు కోరారు.

ఘనంగా బోనాల ఊరేగింపు

ఊరేగింపుగా బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

ఏర్గట్ల, డిసెంబర్ 24: మండల కేంద్రంలోని మల్లన్న జాతర ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు భక్తులు బోనాల ఊరేగింపు నిర్వహించారు. మల్లన్న ఆలయంతోపాటు అయ్యప్ప స్వామి ఆలయం వద్ద సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు, జాతర నిర్వహించనున్నట్లు అయ్యప్ప స్వాములు, యాదవ సంఘ సభ్యులు తెలిపారు. మంగళవారం స్థానిక నరసింహ స్వామి ఆలయం వద్ద అన్నదానం నిర్వహించనున్నట్లు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. మూడు ఆలయాల వద్ద రెండు రోజులు అన్నదానం నిర్వహించడం ఇదే మొదటి సారని, గ్రామస్తులతోపాటు మండలంలోని చుట్టు పక్కల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. బట్టాపూర్‌లో మల్లన్న స్వామి ఆలయం వద్ద అన్నదానం నిర్వహించనున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు.

31న మల్లన్న జాతర, కల్యాణం

బోధన్ రూరల్, డిసెంబర్ 24: మండలంలోని ఊట్‌పల్లి గ్రామంలో ఉన్న మల్లన్న గుట్టపై ఈ నెల 31న మల్లన్న స్వామి జాతర–కల్యాణం నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవానికి మల్లారం స్వామి గుట్ట పిట్ల కృష్ణమహారాజ్ హాజరవుతారని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నేడు ఆలయ వార్షికోత్సవం

నందిపేట్, డిసెంబర్ 24: మండల కేంద్రంలోని ముత్యాలమ్మ ఆలయ 2వ వార్షికోత్సవంలో సోమవారం ఉదయం 7 గంటలకు అమ్మవారికి అభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం ఉంటుందని, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

రేపు మద్దుల్ లక్ష్మీనరసింహస్వామి జాతర

ధర్పల్లి, డిసెంబర్ 24 : ఇందల్వాయి వెళ్లే రోడ్డులో మద్దుల్ అటవీ ప్రాంతంలో ఉన్న మద్దుల్ శ్రీలక్ష్మీ నర్సింహస్వామి ఆలయ జాతరను మంగళవారం (రేపు) నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జాతర కోసం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. జాతరను ప్రతి ఏడాది ఘనంగా నిర్వహిస్తామని, భక్తులకు అన్నదానం చేస్తామని తెలిపారు. మండలంతోపాటు చుట్టుపక్కల మండలాలైన ధర్పల్లి, సిరికొండ తదితర మండలాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో రానున్నట్లు పేర్కొన్నారు.

మెగా వైద్య శిబిరం

బోధన్ రూరల్, డిసెంబర్ 24: మండలంలోని భూలక్ష్మిక్యాంప్ గ్రామంలో ఆదివారం నిజామాబాద్ సుఖీభవ సూపర్ స్పెషాలిటీ దవాఖాన ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్లు బాస్కర్‌రెడ్డి, రాజ్‌కమల్ గౌడ్ వైద్య పరీక్షలు నిర్వహిం మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ బెజ్జం వెంకట్‌రెడ్డి, దవాఖాన నిర్వాహకులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో శంకర్, సర్పంచ్

రెంజల్, డిసెంబర్ 22: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శంకర్ సూచించారు. కందకుర్తి, కళ్యాపూర్ గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా సర్పంచులు ఖలీంబేగ్, కాశం నిరంజని ఆధ్యక్షతన ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయాల ఆవరణలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 17 పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక వాహనంలో పథకాలకు సంబంధించిన వీడియోను ప్రదర్శించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను పొందుపరిచిన 2024 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఎంపీడీవో శంకర్, ప్రజాప్రతినిధులు, అధికారులు ఆవిష్కరించారు. నీలా విండో చైర్మన్ ఇమ్రాన్‌బేగ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీలారాణి, సాటాపూర్ ఎస్‌బీఐ మేనేజర్ లక్ష్మీనారాయణ శాస్త్రి, ఉప సర్పంచ్ దేవోళ్ల యోగేశ్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Armoor Branch, Dist. Nizamabad** agreed to accord Loan to **Borrower:Chinthakunta Devika** W/o. Gangaram, Occ:Business, R/o. H.No.1-47, Velmal (V), Nandipet (M) Nizamabad (Dist) on mortgage of the schedule referred plot property. of **Chinthakunta Gangaram**. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

All that the Open Place of Dismantled House bearing G.P.No.1-43/1 (Assessment No. 140) admeasuring total site area 800.00 Sq. fts equal to 88.88 Sq.Yds or 74.31 Sq.Mtrs situated at Velmal Village of Nandipet Mandal, Nizamabad District, within the limits of Gram Panchayat Velmal, under the Jurisdiction of Regn.Sub Dist. Armoor and Regn.Dist Nizamabad (Subject matter to the Regd.Sale Deed Doct No.2874/2021 Dt.16.03.2021 SRO Armoor) **Bounded as below: North:** G.P.Road, **South:** G.P.Road, **East:** House of Matta Ashok, **West:** Plot of Chinthakunta Nadpi Gangaram.

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409

క్రైస్తవులకు క్రిస్మస్ కానుకల పంపిణీ

క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలను అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

ఏర్గట్ల, డిసెంబర్ 24: క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం వద్ద ఆదివారం క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలను అధికారులు, ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. తహసీల్దార్ యూసుఫ్‌తో కలిసి ఎంపీపీ కొలిప్యాక ఉపేందర్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు గుల్లె రాజేశ్వర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎనుగందుల రాజాపూర్ణానందం, కాంగ్రెస్ జిల్లా నాయకుడు అడెం గంగాప్రసాద్ 50 మంది క్రైస్తవులకు కానుకలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ సదానంద్, బీఆర్ఎస్ నాయకుడు పాలింగ్ పాల్గొన్నారు.

చందూర్‌లో..

చందూర్, డిసెంబర్ 24 : మండలకేంద్రంలో ఎంపీపీ లావణ్యా రాంరెడ్డి క్రైస్తవులకు ప్రభుత్వం సరఫరా చేసిన కానుకలను ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Armoor Branch, Dist. Nizamabad** agreed to accord Loan to **Borrower:Tripuraneni Basava Purna** W/o. Tripuraneni Sathya Prasad, Age 57 Yrs, R/o H.No.3-52, Andhra Nagar (V), Nandipet (M) Nizamabad (Dist) on mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE PROPERTY

All that the Existing B.T.Roofed and Tin Shed Roofed residential House bearing G.P.Door No.3-52 (Assessment No.424), situated at Andhra Nagar H/o. Velmal Village of Nandipet Mandal, Nizamabad District, within the limits of Gram Panchayat Andhra Nagar under the jurisdiction of Regn.Sub Dist. Armoor and Regn.Dist Nizamabad (Subject matter of the Regd.Gift Settlement Deed Doct No.5932/2023 Dtd: 15.09.2023, SRO Armoor) **Admeasuring :** Total site area 50'-0" x 125'-0"=6250.00 Sq.fts equal to 694.44 Sq.Yds or 580.55 Sq.Mtrs B.T.Roofed Built up area 893.00 Sq.fts Tin shed Roofed Built up area 92.00 Sq.fts **Bounded as below**(As per Regd. Document) **North:** G.P.Road, **South:** House of E.Venkate shwarlu, **East:** House of V.Sadashiv Rao, **West:** G.P.Road

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409

క్రిస్మస్ పండుగకు చర్చిలు ముస్తాబు

శక్కర్‌నగర్/రెంజల్, డిసెంబర్ 24: క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని బోధన్ పట్టణంలోని పలు చర్చిలను ప్రత్యేకంగా అలంకరించారు. ఆచన్‌పల్లిలోని సీఎస్ఐ చర్చి, రాకాసీపేట్‌లోని ఇండియన్ బాప్టిస్ట్ చర్చితోపాటు పట్టణంలోని పలు చర్చిల్లో సోమవారం పండుగను నిర్వహించనున్నారు. రెంజల్ మండలంలోని నీలా క్యాంప్, వీరన్నగుట్ట, బాగేపల్లి, కునేపల్లి, తాడ్‌బిలోలి, దూపల్లి గ్రామాల్లో చర్చిలను విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు.

బోధన్ పట్టణం ఆచన్‌పల్లి సీఎస్ఐ చర్చి

క్యాంప్‌లో విద్యుత్ దీపాలతో ముస్తాబైన మరియరాణి చర్చి

దత్త జయంతి వేడుకలు ప్రారంభం

నందిపేట్, డిసెంబర్ 24: మండల కేంద్రంలోని కేదారేశ్వర ఆశ్రమం పలుగుట్టపై ఆదివారం ఆశ్రమ వ్యవస్థాపకుడు మంగిరాములు మహరాజ్